# గిరిజన జిల్లాలో విధులు నిర్వర్తించడం సంతోషకరం

**– కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**
**– తాను పుట్టి పెరిగింది తెలంగాణలోనే..**



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 15 (మనం ప్రతినిధి):** గిరిజనులు అధికంగా నివసించే జిల్లాలో జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు సాయంత్రం 4.23 నిమిషాలకు ఐడిఓసిలో తన ఛాంబర్లో తొలి సంతకం చేసి నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ చాంబర్ లో జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్ద జిల్లాలో కలెక్టర్ గా పనిచేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అందరిని సమన్వయం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తానని చెప్పారు. తాను పుట్టి పెరిగింది తెలంగాణలోనేనని, మన రాష్ట్రంలో లోనే కలెక్టర్ గా పని చేయడం సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. గిరిజనులు అధికంగా నివసించే ఈ జిల్లా ప్రజలకు సేవలు అందించే అవకాశం రావడం చాలా సంతోషమని చెప్పారు. విద్యాభ్యాసం రోజుల్లో చిన్నతనంలో ఈ ప్రాంతానికి వచ్చానని, ఈ ప్రాంతం పట్ల సమగ్రమైన అవగాహన ఉన్నట్లు చెప్పారు. వైద్య విద్యనభ్యసించిన తాను ప్రజలకు సేవ చేసేందుకు సివిల్ సర్వీస్ లోకి వచ్చినట్లు చెప్పారు. 2016లో సివిల్స్ సాధించిన తాను భువనగిరి, జిహెచ్ఎంసి హైదరాబాదులో అదనపు కమిషనర్ గా విధులు నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతన కలెక్టర్ గా బదిలీపై వచ్చిన ప్రియాంక అలా శనివారం సాయంత్రం 4 గంటల 23 నిమిషాలకు ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. హైద్రాబాద్ జిహెచ్ఎంసి అదనపు కమిషనరుగా పనిచేస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బదిలీపై వచ్చారు. ముందుగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఇల్లందు గెస్ట్ హౌస్ కు చేరుకున్న కలెక్టర్ ప్రియాంకకు జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ గన్యా, కలెక్టరేట్ పర్యవేక్షకులు అనంత రామకృష్ణ, లక్ష్మీదేవిపల్లి తహసిల్దార్ నాగరాజు, చుంచుపల్లి తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఇల్లందు తహసిల్దార్ కృష్ణవేణి, సిసి దినేష్ తదితరులు నూతన కలెక్టర్ కు గుచ్ఛం అందించి స్వాగతం పలికారు

# ఐటిడిఏ పిఓ గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్



**భద్రాచలం, జూలై 15( మనం న్యూస్ ):** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ప్రాజెక్టు అధికారిగా ప్రతీక్ జైన్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం మధ్యాహ్నం పిఓ ఛాంబర్ లో ఇప్పటివరకు ఐటీడీఏ పీవో గా పనిచేసి పదోన్నతి పై సేర్ప్ సీఈఓ గా వెళుతున్న గౌతంపోట్రూ నుండి పిఓగా బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోనే జన్మించి, విద్యాభ్యాసం అంతా ఢిల్లీలో ఉన్న దయానంద విహార్ పబ్లిక్ స్కూల్లో చదివానని ,2009 సంవత్సరం నుండి 2013 సంవత్సరం వరకు ఐఐటి బీటెక్ ట్రిబుల్ ఈ ఈ ఈ కోర్సు గౌహతిలో పూర్తి చేశానని, అలాగే 2017 నుండి 2019 వరకు జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు పూర్తి చేశానని తెలిపారు. ఇండియాలో 88 శాతం ర్యాంకు రావడం వలన మే 2018 నుండి జూలై 2019 వరకు అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేశానని, అనంతరం జూలై 2019 నుండి అక్టోబర్ 2019 వరకు జల శక్తి మినిస్టరీ దగ్గర అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేసి ,9 ఫిబ్రవరి 2020 రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ గా పని చేసి పదోన్నతి పై భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా శనివారం బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలో ని ఆదివాసి గిరిజనులకు తన సేవలను తప్పనిసరిగా అందిస్తానన్నారు. ఏజెన్సీ ఏరియాలలో గిరిజనుల కోసం సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అందరి సహకారంతో తన విధులను సమర్థవంతంగా నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని ,ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వహించి గిరిజనులకు మరింత సేవలు అందించాలని అన్నారు. అనంతరం బదిలీపై వెళుతున్న పిఒకు విధులలో జాయిన్ అయిన పిఓకు భద్రాచలం ఆర్డీవో రత్న కళ్యాణి, యూనిట్ అధికారులు, సిబ్బంది చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ ఇన్చార్జి ఆర్ సి ఓ గురుకులం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏవోభీమ్, ఏ సి ఎం ఓ రమణయ్య, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏటీడీవోలు, ఐటిటిఏ కార్యాలయం యూనిట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

ఆదివారం | 16 | జూలై | 2023 | పేజీలు : 7


# రూ. వెయ్యి కోట్లన్నారు.. మంజూరు చేయరు...



**– సిఎం హామీకి ఏడాది**
**– రూ.10వేల చొప్పున ఇంకా అందని ఆర్థిక సాయం**
**– భద్రాద్రి కి కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ హుళక్కేనా....?**



**భద్రాచలం, జూలై 15 (మనం న్యూస్):** భద్రాద్రి వాసులకు సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖల్లోనే ఉన్నాయి. వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పి నేటితో ఏడాది పూర్తవుతున్నా ఇంతవరకూ ఆర్థిక సాయం అందలేదు.

గత ఏడాది జూలై 16 న వరద ముంపు ప్రాంతాల పర్యటనలో భాగంగా భద్రాచలంలో గోదావరి నదిపై సీఎం కేసీఆర్ గంగమ్మ తల్లికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి పూజలు చేశారు. అనంతరం కరకట్టను పరిశీలించిన సీఎం కేసీఆర్ భద్రాచలం జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి వెళ్ళి అక్కడ ముంపు బాధితులకు ధైర్యం చెప్పారు. వారి ఆరోగ్య పరిస్థితులు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న నిత్యావసర వస్తువుల, సౌకర్యాలు, వైద్యం, ఇతర సహాయం గురించి సీఎం ఆరా తీశారు. వారిని పేరు,పేరునా పలకరించారు. వరద వలన పడుతున్న బాధలను ముఖ్యమంత్రి కెసిఆర్ కు బాధితులు మొరపెట్టుకున్నారు. భారీ వర్షాలను, 6లో..

# మత్తు వైద్యులదే కీలక పాత్ర

**మమత ఎద్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ**
**అనస్తీషియాలజిస్టు రాష్ట్ర స్థాయి సదస్సు ప్రారంభం**

7 లో



## షర్మిలపై కందాల అనుచిత వ్యాఖ్యలు



**తిరుమలాయపాలెం, జూలై 15 (మనం న్యూస్):** వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల రెడ్డి పై పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని నంద్యాల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మీరు ఏ పార్టీ నుండి బీఫామ్ తెచ్చుకొని గెలిచినారో మీకు గుర్తుందా కందాళను ప్రశ్నించారు. మీకు రాజకీయంగా భవిష్యత్తును కలిగించినటువంటి వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని, కాంగ్రెసును విడిచి టిఆర్ఎస్ పార్టీలో చేరింది మీరు కాదా అని అన్నారు. మీ గెలుపు కోసం పాలేరు నియోజకవర్గం లో నిరంతరం శ్రమించినటువంటి ప్రజల మనోభావాలను దెబ్బతీసి మీ స్వార్థం, కాంట్రాక్ట్‌లు, వ్యాపారాల కోసం నిట్ట నిలువునా ఆనాడు కాంగ్రెస్ కార్యకర్తలను, అభిమానులను వదిలి వెళ్ళింది వాస్తవం కాదా అన్నారు. గత 2018 సాధారణ ఎన్నికలలో మీరు పోటీ చేయడానికి అఫిడవిట్ సమర్పించినప్పుడు మీకున్నటువంటి అప్పులకు, ఆస్తులకు సమాన లెక్కలు చూపించినారు, మరి ఆరోజు నుండి టిఆర్ఎస్ (ఇప్పుడు బిఆర్ఎస్) నేటి వరకు మీ ఆస్తులు ఎంత ఉన్నాయని వాటిని బహిరంగపరచాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రమాద బీమా సొమ్ము అందజేత



**తిరుమలాయపాలెం, జూలై 15 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన రంగు గోవర్ధన చారి పైనంపల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ నందు రూ .399 /- లతో 10 లక్షల టాటా గాగ్ ఇన్సురెన్సు పాలసీ తీసుకున్నారు . వారు డిసెంబర్ నెలలో ప్రమాదవశాత్తు రోడ్ ఆక్సిడెంట్ నందు మృతి చెందారు . ఆయనకి భార్య, కూతురు కుమారుడు ఉన్నారు. కుటుంబ పోషణ నిమిత్తం ఖమ్మం లోని ఒక బంగారు దుకాణం లో పని చేస్తున్నారు. ఇదే క్రమంలో పని ముగించుకుని ఖమ్మం నుండి పైనంపల్లి గ్రామానికి వస్తుండగా దురదృష్టవశాత్తు రోడ్ ఆక్సిడెంట్ లో మృతి చెందారు. వారి కుటుంబసభ్యులు టాటా గాగ్ ఇన్సూరెన్సు క్లెయిమ్ అమౌంట్ కోసం దరఖాస్తు చేసుకోగా, పోస్టల్ శాఖ, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు వారు సత్వరమే స్పందించి పూర్తి డాకుమెంట్స్ ని టాటా కంపెనీ వారికి సమర్పించి సత్వరమే క్లెయిమ్ మంజూరు చేయించారు. అట్టి అమౌంట్ ఛేక్యూ ని ఖమ్మం పోస్టల్ సూపరింటెండెంట్ బి రవికుమార్ చారి నామినీ అయినా రంగు ఉమారాణికి అందజేశారు. ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంకు తెలంగాణ సర్కిల్ చీఫ్ మేనేజర్ భూక్యా భాస్కర్ నాయక్, పైనంపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కే నారాయణ రావు, ఇండియాపోస్ట్ ప్రెమెంట్స్ బ్యాంకు గాంధీచౌక్ బ్రాంచ్ మేనేజర్ ఏ అనిల్ కుమార్ , ఖమ్మం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ వై కోటేశ్వర్ , సుబ్లేడ్ సబ్ పోస్ట్ మాస్టర్ పవన్ కుమార్, పైనంపల్లి గ్రామ ఎంపీటీసీ, సర్పంచు , ఉప సర్పంచ్, దమ్మాయిగూడెం గ్రామా సర్పంచ్ ఏ నాగేశ్వర్ , గ్రామా పెద్దలు, ఇండియాపోస్ట్ పేమెంట్ బ్యాంకు సిబ్బంది, ఖమ్మం నార్త్ సబ్ డివిజన్ ఎం ఓ స్ లక్ష్మయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలి



**తిరుమలాయపాలెం, జూలై 15 (మనం న్యూస్):** గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మెకు సీపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ, అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) సంఘీభావం తెలిపింది. అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకట రాంరెడ్డి, సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ సమ్మె శిబిరాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడుతూ పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత, జీవిత బీమా లాంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మండల నాయకులు పోలేపొంగు నాగయ్య,గొర్రెపాటి వీరస్వామి, బ్రహ్మ చారి,రామనబోయిన శ్రీను, కుసుమా, మాల్సూర్, అడేపు నగేష్ సర్దార్,ృ.శంకర గ్రామపంచాయతీ వర్కర్లు ఎండి పాషా, మీగడ సైదులు, చుంచు ఎల్లయ్య, బషీర్,రవి,మల్సూరు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలను పరామర్శించిన బెల్లం శ్రీనివాస్

**తిరుమలాయపాలెం, జూలై 15 (మనం న్యూస్) :** జల్లేపల్లి గ్రామంలో ఈ నెల 9న వనభోజనాల కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చేతిలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్తలు పందిరి రమేష్ సిర్ర యాకయ్య గుర్రాల రమేష్‌ను, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో గొడవలు సృష్టించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటివి జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రేఖ ముత్తయ్య గ్రామస్తులు ఉన్నారు



# అఖిల భారత రైతు కూలీ సంఘం ప్రదర్శన

### తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**తిరుమలాయపాలెం, జూలై 15 (మనం న్యూస్):** రైతాంగానికి ఇచ్చిన హామీలను విస్మరించిందని లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని నేటికీ అమలు చేయలేదని తక్షణమే రుణమాఫీ చేయాలని కేసీఆర్ ప్రభుత్వాన్ని అఖిల భారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. బ్యాంకుల ద్వారా రైతాంగానికి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. శనివారం స్థానిక తిరుమలయపాలెం తహశీల్దార్ కార్యాలయం ముందు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు సరిపడా ప్రభుత్వమే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి ప్రభుత్వమే నేరుగా వ్యవసాయ పరికరాలు సబ్సిడీ కింద అందించాలన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు వ్యవసాయ పరికరాలు, ఎరువులు 50% సబ్సిడీపై ప్రభుత్వమే అందించాలన్నారు. పెండింగ్ లో ఉన్న పట్టాదారుపాస్ పుస్తకాలను వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోలే పొంగు నాగయ్య జిల్లా నాయకులు గొర్రెపాటి వీరస్వామి, బ్రహ్మ చారి, మల్సూర్ ,కుసుమక్క, శ్రీను సర్దార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా మురళీమోజస్





**కల్లూరు జులై 15( మనం న్యూస్):** మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మురళి మోజేష్ తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడ్డారు. హైదరాబాద్ యస్ ఆర్ నగర్ నందు తెలుగు క్రైస్తవ పరిరక్షణ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ పిడుగు విజయకుమార్ ఆధ్వర్యంలో నియామక పత్రము అందించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన మురళీమోజేస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డివిజన్ ల వారీగా మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. క్రైస్తవుల పరిరక్షణకు తోడ్పడతానని అన్నారు. నాపై నమ్మకం ఉంచి బాధ్యతయుతమైన పదవిని అప్పగించినందుకు జాతీయ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ పేద విద్యార్థులకు బుక్స్ పంపిణీ, గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంపులు, ఉచితంగా మందులు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.క్రైస్తవ హక్కులకై నిరంతరం పోరాటం చేస్తానని, ప్రభుత్వం నుండి ఇచ్చే ప్రతి పథకమును క్రైస్తవులకు అందేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. క్రైస్తవ ప్రజలు ఈ దేశ క్షేమం కోసం రాజుల కొరకు ప్రధానుల కొరకు ప్రార్థించాలని కోరారు.

# పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### – బిజెపి ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బీపీ నాయక్



**ఏన్కూరు, జూలై 15(మనం న్యూస్):** గ్రామాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ గిరిజన మోర్చా, ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బీపీ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో గత పది రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బీజేపీ నాయకులతో కలిసి సంగీభావం తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సైతం తమ ప్రాణాలను పణంగా పెట్టి కరోనా బాధితులను కాపాడిన ఘనత పారిశుద్ధ్య కార్మికులదని, అలాంటి కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టం మూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి పురస్కారాలు లభించాయని, వాటిని కూడా తమ గొప్పలుగా చెప్పుకుంటున్న ప్రభుత్వానికి పారిశుద్ధ్య కార్మికుల గోడు పట్టడం లేదని విమర్శించారు. పారిశుద్ధ్య కార్మికులకు కనీస సౌకర్యాలను అమలు చేసి వారికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీజేపీ వారిపక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, నాయకులు నరుకుళ్ల వెంకటేశ్వర్లు, ఈసం రమేష్, దుద్దుకూరి కార్తీక్, నల్లగట్టు ప్రవీణ్, గుగులోత్ శశికిరణ్, రాములు, మనోహర్, లక్ష్మీ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# గర్ల్స్ హైస్కూల్‌లో పిటిఎం సమావేశం

### విద్యార్థులకు క్విజ్ పోటీలు – విజేతలకు బహుమతులు ప్రదానం





**మధిర,జూలై15(మనం న్యూస్) :** మధిర గర్ల్స్ హైస్కూల్‌లో పిటీఎం సమావేశం పాఠశాల ప్రధానో పాధ్యాయుని స్వప్న అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి గురించి, ఇంటింటా చదువుల పంట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు ఇంటి వద్ద వారానికి ఒక గంట ఆ వారంలో పాఠశాలలో జరిగిన పాఠ్యాంశాలపై ఆన్లైన్లో పరీక్షరాసేటట్లు ప్రోత్సహించ వలసిందిగా కోరినారు. తదుపరి కాలం వీరభద్ర రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పై క్విజ్ నిర్వహించినారు .ఈ పోటీలో మొదటి బహుమతి ఎస్ .ప్రేమిత , ద్వితీయ బహుమతి ఎస్. సన, తృతీయ బహుమతి ఎస్. పూజిత నగదు బహుమతులను గెలుచుకున్నారు. కార్యక్రమంలో పారుపల్లి వెంకటేశ్వరరావు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి వెంకటేశ్వరరావు , కాలం వీరభద్ర రావు , పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎన్. స్వప్న , పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వంటవార్పుతో పంచాయితీ కార్మికుల నిరసన



**కారేపల్లి రూరల్, జూలై15 (మనం న్యూస్) :** తమ సమస్యలు పరిష్కరించాలంటూ పంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం పదో రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సమ్మె శిబిరం ముందు వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కే నరేంద్ర మాట్లాడుతూ అవార్డులు వచ్చేదాకా వెట్టి చాకిరి చేయించుకుని సమస్యలు పరిష్కరించాలని అడిగితే పట్టించుకోకుండా ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వం ఇలాగే తాత్సారం చేస్తే పంచాయతీ కార్మికుల కుటుంబాల ఆగ్రహానికి సైతం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తిరపయ్య, శీను, కొమరయ్య, యాదగిరి, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి ఆధ్వర్యంలో మేకల పశువుల సంత

**మధిర, జులై 15 (మనం న్యూస్ ):** మధిర నియోజకవర్గం పాటుగా పలు ప్రాంతాల నుండి మేకల పశువుల అమ్మకాలు కొనుగోలు నిర్వహించేందుకు ఆంధ్ర ప్రాంతమైన నందిగామ చిల్లకల్లు సంతలకు రైతులు వెళ్లాల్సి ఉంది. సంత కోసం ఆంధ్ర ప్రాంతానికి పోయే అవసరం లేకుండా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో బోనకల్ సబ్ యార్డు నందు మేకల , పశువుల సంత నిర్వహించాలని నిర్ణయించుకున్న ఏం సి పాలకవర్గం శనివారం మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జి సత్యనారాయణ నందిగామ సంత , చిల్లకల్లు మరియు కోదాడ సంతలు సందర్శించి వాటి నిర్వహణ వనరుల ఏర్పాటు చేయడం పై విశ్లేషణ , మార్కెట్ ఆదాయం కోసం రైతులు , వ్యాపారస్తుల నుండి వివరాలు తెలుసుకుని ఆయా మార్కెట్లలో అధికారులను కలిసి వివరాలు అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దినేష్ కుమార్, అసిస్టెంట్ సూపర్ వైజర్ జగదీష్ కుమార్ , నాగరాజు పాల్గొన్నారు .

## టీపీసీసీ ప్రచార కమిటీ కో –చైర్మన్ గా పొంగులేటి నియామకం తో సంబరాలు



**మధిర,జూలై15(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్ గా నియమించటం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆనందం వ్యక్తం చేశారు. మధిర పట్టణంలోని వైయస్సార్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు కోటా రాంబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రచార కమిటీ కో చైర్మన్ గా నియమించినందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి, శాసనసభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ మరియు వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## డా.రామనాథంకు నియామకపు ఉత్తర్వులు అందచేసిన కాసాని

**మధిర, జూలై15(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులుగా నియామకమైన డా. వాసిరెడ్డి రామనాథం కి శనివారం హైదరాబాద్ లోని టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయం యన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్ లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి ఈరోజు వరకు కేవలం తెలుగుదేశం పార్టీకే తన రాజకీయ ప్రస్థానాన్ని అంకితం చేసి, సుశిక్షితుడైన నాయకునిగా సుదీర్ఘ అనుభవాన్ని గడించిన డాక్టర్ రామనాథం నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన ఈ బాధ్యతకు శక్తి వంచన లేకుండా కృషిచేసి, పార్టీ శ్రేణులను, నాయకులను కలుపుకొని సమిష్టి కృషితో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రబలమైన శక్తిగా నిలబెడతానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్ , రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కనగాల సాంబశివరావు , మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు , కోటి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పొంగులేటి నియామకం పట్ల హర్షం



**వైరా, జులై 15(మనం న్యూస్ ):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో కన్వీనర్ గా పొంగులేటిని నియమించడం పట్ల వైరా పట్టణం లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు క్రాస్ రోడ్ లో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే అందుకు పొంగులేటి నియామకం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు పొంగులేటి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ను బలోపేతం చేస్తారని ఇది మంచి శుభ పరిణామం అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మిట్టపల్లి నాగి దార్నా రాజశేఖర్ చాపల సొసైటీ అధ్యక్షుడు షేక్ రహీం నాయకులు పనితీ సైదులు పంది సైదులు పోటు మధు కొల్లి రమేష్ తిరుపతి శీను మచ్చ రామారావు జాలాది రామకృష్ణ ఐలూరి మోహన్ రెడ్డి ఇటికల మురళి పాశం రవి సాగినేని నాగేశ్వరరావు సంగీపు ఎంకన్న కన్నిగంటి హుస్సేన్ మోదుగు లక్ష్మయ్య పర్స రవి దేవల గోవిందరావు ధీరావత్ వెంకటేశ్వర్లు మేడిశెట్టి కృష్ణ కారుకొండ నరేష్ బానోతు బిక్య బండారి తిరుపతిరావు నిప్పు సత్యం ఏదునూరు రాము కొండవీటి మధు దుగ్గిరాల జాకోబు పూర్ణ కంటి అభిలాష్ ఉయ్యూరు రామకృష్ణ తాజుద్దీన్ తేల్లూరి కృష్ణ షేక్ సలీం దారా బాబు చెరుకూరు శీను పొట్లపల్లి నాగేశ్వరరావు పనితీ అబ్బాస్ ధారా బాబు తురక రాములు కుదురుపాక వెంకన్న ఏదునూరి వెంకన్న తిరుమలరావు గుగులోతు విజయ్ గుగులోతు సాయి హనుమ ఉయ్యూరు నాగేశ్వరరావు బండారి వెంకట్రావు దేవజ్ఞానసాయి పుల్లూరి మహేష్ బండారి శేఖర్ తురక బాబు నంబూరి వేణు జాలాది వెంకటయ్య అప్పం సుమన్ తదితరులు పాల్గొన్నారు

## లిటిల్ ఫ్లవర్ ఫ్రైడ్ స్కూల్లో బోనాల జాతర



**వైరా, జులై 15(మనం న్యూస్ ):** వైరా లోని లిటిల్ ఫ్లవర్ ఫ్రైడ్ స్కూల్లో శనివారం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఒక చేతిలో ఖడ్గంతో మరో చేతిలో భరణితో ముందు ఉన్న యాప చెట్టును అలాగే ఉంచి చుట్టూ ఆలయంగా వుంచారు. ఒక్కో రీతిలో ఆ తల్లిని పోచమ్మ మైసమ్మ, ఎల్లమ్మ, ముత్యాలమ్మ, మరిడమ్మ, మహంకాళి అమ్మగా పూజిస్తారని ప్రిన్సిపాల్ రేఖ అన్నారు . రూపం ఏదైనా భావం ఒక్కటే అనే విధంగా జీవితంలో నీ మాధుర్యాన్ని చవిచూపించే సాంస్క ృతిక వేడుక ఈ భోనాల పండుగని ఆమె అన్నారు. బోనాల తెలంగాణ సంస్క ృతి సాంప్రదాయాలకు ప్రతికని తెలంగాణ సంస్క ృతి ప్రపంచానికి ఆదర్శంగా ఉందని అన్నారు. తెలంగాణ సాంప్రదాయాలకు అనుగుణంగానిర్వహించడంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ అండ్ ఫ్రైడ్ పాఠశాల ముందువరసలో వుంటుందని డైరెక్టర్లు డాక్టర్ భూమేష, డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. తెలంగాణ సంస్క ృతి సాంప్రదాయాలను ఎల్లవేళలా ముందు ఉంచాలని వారు అన్నారు. అనంతరం పిల్లలు బోనాలు ఎత్తు కొని విచిత్ర వేషధారణ, వస్త్రాభరణంతో ఎంతో చూపులను ఆకర్షించింది. పిల్లలు బొనాలతో, డాన్సలతో అలరించారు. ఉపాధ్యాయలు బోనాల సంసృతి సంప్రదాయాలతొ ఆడి నృత్యాలు తో చూపురలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లొ లిటిల్ ఫ్రైడ్ స్కూల్ పిల్లలు వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



## అభివృద్ధి పనులకు జెడ్పీ ఛైర్మన్ శంకుస్థాపన

**మధిర,జూలై15(మనం న్యూస్):** మధిర మండలం ఆత్కూరు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరీ చేసిన ఎస్ డి ఎఫ్ విధుల్లో భాగంగా గ్రామపంచాయితీకి 10లక్షలు మంజూరయ్యాయి. మంజూరైన ఈ ఎస్ డి ఎఫ్ నిధులతో ఆత్కూరు గ్రామం లో 10లక్షల అంచనగల సీసీ రోడ్ల నిర్మాణానికి మండల, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికులు పలు భూ సమస్యలు తెలియజేయగా వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

## ఉమ్మడి పౌరస్మృతిపై అభిప్రాయ సేకరణకు గడువు పెంపు

### – భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షులు యాకూబ్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 15 (మనంప్రతినిధి) :** ఉమ్మడి పౌరస్మ ృతిపై లా కమిషన్ ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణకు గడువు తేదీని ఈ నెల 28 వరకు పొడిగించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు యండీ. యాకూబ్ పాషా శనివారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. పౌరులు తమ అభిప్రాయాలను మెంబర్ సెక్రటరీ–ఎల్ సి ఐ జిల్లా.ఐఎన్ అనే వెబ్సైట్ నందు వ్యక్తపరచాలన్నారు.





## చిన్నలింగయ్య చిత్రపటానికి ఎంఎల్ఏ సండ్ర నివాళి

**సత్తుపల్లి టౌన్, జులై 15 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన పొన్నగంటి చిన్నలింగయ్య దశదిన కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాజరై పొన్నగంటి చిన్నలింగయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వీరితోపాటు జడ్పీటీసీ కుసంపూడి రామారావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మండల నాయకులు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, వీరపనేని బాబీ, కౌన్సిలర్ మట్టా ప్రసాద్, డీసీసీబీ డైరెక్టరు మోదుగు పుల్లారావు, మోరంపూడి శ్రీధర్, గ్రామ మారగాని గురవయ్య, ఉప సర్పంచ్ తోటచర్ల భాను ప్రకాష్, దేవరపల్లి రాధాకృష్ణ మూర్తి, దేవరపల్లి ప్రసాద్, భూక్యా మల్లేశ్వరరావు, పొనుగుమాటి రాంబాబు, బొంతు సత్యనారాయణ, గుత్తా సత్యనారాయణ, ముత్తుము వెంకటేశ్వరావు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, షేక్ నాగుల్ మీరా,నాయుడు దుర్గయ్య, నాయుడు కోటేశ్వరరావు, కందుకూరి వెంకన్న, కోసూరి మాధవరావు, మెడ జగ్గారావు తదితరులున్నారు.

# జీతాలు పెంచే వరకు బస్సులను కదలనివ్వం

## – సీఐటీయూ ఆధ్వర్యంలో అద్దె బస్సుల కార్మికుల సమ్మె ప్రారంభం
## – జీతాలు పెంచే వరకు సమ్మె కొనసాగుతుంది : భూక్యా రమేష్ హెచ్చరిక





**భద్రాద్రి కొత్తగూడెం జూలై 15 (మనంప్రతినిధి):** సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నుంచి అద్దె బస్సుల కార్మికుల సమ్మె ప్రారంభమైంది. కార్మికుల హక్కుల కోసం, జీతాల పెంపు కోసం, న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ అద్దె బస్సుల కార్మికుల సమ్మె కొనసాగుతుందనీ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. ఉదయం మూడు గంటల నుండి బస్సులు డిపోలకే పరిమితమయ్యావిధంగా కార్మికులు శాంతి యుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా రమేష్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా దశల వారీగా పోరాటం నిర్వహించడం జరిగిందనీ అన్నారు. డిపో మేనేజర్ గారికి, జిల్లా లేబర్ ఆఫీసర్ కు , బస్సుల యజమానులకి వినతి పత్రాలు సమర్పించామనారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. జూలై ఒకటో తారీకు న సమ్మె నోటీసు ఇచ్చిన నేటి వరకు స్పందన లేకపోవడంతో సమ్మెకు దిగామని తెలిపారు. సమ్మె బాట పట్టిన విషయాన్ని తెల్సుకున్న బస్సు యజమానులు చర్చలకు వచ్చారని తెలిపారు. జీతాల పెంపు కోసం చర్చలు సాయంత్రం వరకు కొనసాగిన కూడా యజమానులు చర్చలను సఫలీకృతం కాకుండా చేశారని విమర్శించారు. చర్చలు సఫలం కాలేదు కనుక అద్దె బస్సుల డ్రైవర్లు సమ్మె ను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హైర్ బస్ డ్రైవర్స్ అండ్ హల్పర్స్ యూనియన్ నాయకులు కత్తి నరసింహరావు, సైదులు, గిరి, శ్రవణ్, ఆదినారాయణ, రాజు, పాషా, వంశీ, గోపీ, శ్రీకాంత్, గంగదర్, ప్రదీప్, పాల్గొన్నారు.

# భోజన కార్మికుల అక్రమ అరెస్టును ఖండించండి:సీఐటీయు

**ఇల్లందు, జూలై 15(మనం న్యూస్) :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ సీఐటీయూ అధ్వర్యంలో ఈ నెల 10,11,12 తేదీలలో ముఖ్యమంత్రి కేసిఆర్ గత ఏడాది మార్చి 15 న అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికుల కు రెండు వేలు జీతం పెంచుతున్నట్లు ప్రకటించి జీవో జారీ చేశారు.కానీ నేటివరకు అమలుకు నోచుకోలేదు, పెంచిన వేతనాలు చెల్లించాలని మెనూ ఛార్జీలు పెంచాలి, గ్యాస్ గుడ్లు ప్రభుత్వమే ఇవ్వాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కోరుతూ టోకెన్ సమ్మె చేసి డీ ఈ ఓ,కలెక్టరు కు వినతి పత్రాన్ని సమర్పించి సమస్యలు పరిష్కరించే వరకు గుడ్డు పెట్టలేదని జిల్లా అధికారులకు చెప్పడం జరిగింది.ప్రభుత్వం స్పందిచకుంటే 14 తర్వాత నిరవదిక సమ్మె చేస్తామని సీఐటీయూ నాయకత్వం అధ్వర్యంలోవిన్నవించుకున్నాము.ప్రభుత్వం నిరవదిక సమ్మె చేస్తామనీ ప్రకటించిన నేపథ్యంలో ఈ రోజు మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్, సీఐటీయూ నాయకులు అబ్దుల్ నబి, కే సుగుణ, వై ఐలమ్మ, జే స్వాతి, ఎం పద్మ,శ్రీలత, ఉమా లను ఇల్లందు పోలీసులు అరెస్టు చేశారు.అక్రమ అరెస్టును సీపీఎం పార్టీ మండల నాయకులు,మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్ లు ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు వెయ్యి రూపాయల వేతనంతో బ్రతుకు ఈడుస్తున్నారని తమకు ముఖ్యమంత్రి స్వయంగా పెంచిన వేతనాలు ఇవ్వ మని అడిగి నందుకు అరెస్టు చేయడాన్ని సీపీఎం పార్టీ ఖండించింది. మరో ప్రకటనలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుల్తానా అక్రమ అరెస్టును ఖండించారు.ఈ కార్యక్రమం లో మునిగంటి లక్ష్మీ, సర్వన్ కుమార్ లు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

## మోకాళ్ళ మీద కూర్చుని కార్మికుల నిరసన



**ఇల్లందు, జూలై 15 (మనం న్యూస్):** ఇల్లందు గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా కొనసాగిస్తున్న కార్మికుల నిరవధిక సమ్మె10వ రోజు సందర్భంగా శనివారం ఇల్లెందులో ఎండిఓ కార్యాలయం ముందు సమ్మెలో పాల్గొన్న కార్మికులు మోకాళ్ళ మీద కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కొక్కు సారంగపాణి,ఎస్కే యాకుబ్ షావలి భానోత్ రామ్ సింగ్, సిఐటియు డివిజన్ కన్వీనర్ ఎస్ఏ నబి, జిల్లా జేఏసీ కో కన్వీనర్ జటంగి వెంకన్న పాల్గొని మాట్లాడుతూ గత పది రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని విమర్శించారు.ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి,సమ్మెను విరమింపచేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలను పెంచి,పర్మినెంట్ చేయాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,ఎనిమిది గంటల పనిని అమలు చేయాలని,కారో బార్,బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్ల మండల జేఏసీ చైర్మన్ తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామల్ల మోహన్ రావు,ఎలక రాధాకృష్ణ,గుగులోతు లక్ష్మణ్,బానోత్ కిషోర్, ఎగ్గి విజయ్ కుమార్, సుమలత,కమల, భాగ్యమ్మ,అరుణ, ఝాన్సీ,ఆర్కే,కుంజ శ్రీను,పడిగ కోటి, ఏడుల్ల రమేష్,భూక్య తిరుపతి,చింతల వెంకటేశ్వర్లు, కారంగుల కిరణ్, దనసరి వంశీ,తాండ్ర కిరణ్ గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

# గోనెల నానికి రేగా పుట్టినరోజు శుభాకాంక్షలు



**బూర్గంపాడు, జూలై 15( మనం న్యూస్):** బూర్గంపాడు బిఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకుడు గోనెల నాని జన్మదిన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు బూర్గంపాడు జడ్పిటిసి శ్రీలత ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యక్రమాల్లో కాకుండా వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు గోనెల నాని చేయటం పట్ల ఎమ్మెల్యే రేగా కాంతారావు, జడ్పిటిసి శ్రీలత అభినందించారు. గోనెల నాని మొదటి నుంచి ప్రజలతో మంచి పరిచయాలు ఉన్నాయి కరోన సమయంలో ఎందరుకో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారు. అంతేకాకుండా గత ఏడాది గోదావరి వరదలు వచ్చిన సందర్భంగా అనేకమందికి నిత్యవసర వస్తువులు ఇతర సహాయ ,సహకారాలు అందించారు. ఎవరికైనా ఏదైనా ఆపద వచ్చిందంటే ముందుండేది నాని మాత్రమే అని మండల ప్రజలు పేర్కొంటున్నారు. నాని పుట్టినరోజు సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మండల ప్రముఖులు ప్రజలు ఆశీస్సులు అందించారు.

# పంచాయితీ కార్మికుల సమ్మె కు సీపీఎం సంఘీభావం



**ఇల్లందు జూలై 15 (మనం న్యూస్):** గత పది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికుల కు సీపీఎం పార్టీ శనివారం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఇల్లందు దీక్ష శిబిరాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి అబ్దుల్ నబి సందర్శించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ప్రైవేటు అనేది ఉండదని, అన్ని వర్గాలకు కార్మికులకు న్యాయం చేస్తానన్న ముఖ్యమంత్రి కేసిఆర్ కనీస వేతనం 26వేలు ఉంటే ఈ కార్మికులు కనీసం 19500 ఇవ్వమన్నా స్పందించడం లేదని,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె చేస్తున్న కార్మికుల కు అన్ని విధాలా ఆదుకుంటామని, వారి సమ్మె లో ప్రయక్షంగా పాల్గొంటామని కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్మికుల సమ్మెతో రోడ్లన్నీ చెత్తమయం

## సమస్య పరిష్కరించాలని ప్రజల డిమాండ్



**బూర్గంపాడు,జూలై 15( మనం న్యూస్ ) :** గత పది రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు న్యాయసమత మైనవని వాటిని వెంటనే పరిష్కరించాలని, ఇప్పటికే బూర్గంపాడు మండల వ్యాప్తంగా, కాలనీ వీధులలో ప పారిశుద్ధ్య లోపంతో వీధులన్నీ కంపు కొడుతున్నాయని, ఇది వర్షాకాలం అయినందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రభుత్వం జే,ఏ,సీ యూనియన్ బాద్యులతో వెంటనే చర్చలు జరిపి ఈ పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలని బూర్గంపాడు మండల ప్రజలు కోరుతున్నారు . కార్మికుల న్యాయమైన డిమాండ్లను కనీస వేతనం కల్పించాలని వారి న్యాయమైన డిమాండ్లు కావున వెంటనే పరిష్కరించి ప్రజలను జబ్బులు పాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉన్నదని ప్రజలు కోరుతున్నారు.

# టీఎస్ టీ టి ఎఫ్ జిల్లా స్థాయి సమావేశం



**ఆళ్లపల్లి జూలై 15 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో టీ ఎస్ టి టి ఎఫ్ జిల్లా సాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి ఎస్ టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు భూకేశంకర్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంక్డోత్ రమేష్ బాబు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయుల కోసం కేవలం టి.ఎస్.టి.టి.ఎఫ్ సంఘం మాత్రమే పనిచేస్తున్నదని, గిరిజన ఉపాధ్యాయులు, గిరిజనేతర సంఘాలను ఆర్థికంగా బలపరుస్తున్న విషయం వాస్తవమని, గిరిజన ఉపాధ్యాయులు పండింగ్ ఉపయోగించుకొని గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రావలసిన ఏ. హెచ్. ఆర్. ఏ. రాకుండా అవుతున్నారని ఏ హెచ్ ఆర్ ఎ ను వెంటనే విడుదల చేయాలని , సి బి ఎస్ ను తొలగించి ఓపిఎస్ గా పునరుద్ధరించాలని కాంట్రాక్టు వ్యవస్థను తొలగించి కేజీబీవీ, గురుకులం, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలలకు విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా అవార్డు పొందిన భూక్యా వీరన్న కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బన్సీలాల్, రవి, భాస్కర్, కవిత, కిషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పంచాయితీ కార్మికుల సమ్మె



**ఆళ్లపల్లి జూలై 15 (మనం న్యూస్):** ఉద్యోగ కార్మికుల జేఏసీ పిలుపు మేరకు తమ సమస్యలను పరిష్కరించాలని శనివారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ లో పనిచేస్తున్న ప్రతి ఒక్క సిబ్బందిని రెగ్యులర్ చేయాలని గ్రామపంచాయతీ సిబ్బంది కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక గ్రాంట్ ఏర్పాటు చేయాలని ఆ గ్రాంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనలు చెల్లించాలని, ప్రతి గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ కల్పించాలని బీమా సౌకర్యం కల్పించాలని, ప్రతి సిబ్బందికి 8 గంటల పని దినములు చేసి ఆదివారం సెలవు దినాలుగా ప్రకటించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పరమ ప్రభుదాస్, కారోబార్లు మల్కాపురి శేఖర్, కొమరం వెంకట్, అశోక్, చలపతి, నాగేందర్, డ్రైవర్స్ పరమ చంద్రబాబు, కీసరి కన్నయ్య, ప్రవీణ్, ఎంపీడబ్ల్యు సువార్త, అనసూర్య, ప్రమీల, కుమారి, ముసలయ్య, ఏలియా, రవీందర్, భూషణం, సమ్మయ్య, నర్సయ్య, క్రిష్ణ, పాల్గొన్నారు.

# ఘనంగా రోటరీ క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం

**భద్రాచలం, జూలై 15( మనం న్యూస్) :** స్థానిక రూప స్కూల్ నందు రోటరీ క్లబ్ భద్రాచలం నూతన అధ్యక్షురాలుగా పచ్చినీలం శ్రీమహాలక్ష్మిని, కార్యదర్శిగా వి. రాజశేఖర్, కోశాధికారిగా ఎన్. విద్యాసాగర్లను రోటరీ డిస్ట్రిక్ట్-3150 గవర్నర్ శ్రీ బూసిరెడ్డి శంకర్రెడ్డి ప్రమాణం చేయించటం జరిగింది. శ్రీమహాలక్ష్మి మాట్లాడుతూ ఈ సంవత్సరం రోటరీ ప్రెసిడెంట్గా అవకాశం రావటం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అని చెపుతూ ఈ సంవత్సరం మహిళా సాధికారత కొరకు వారి అభ్యున్నతికి కృషి చేస్తాను అని తెలియచేయటం జరిగింది.జిల్లా 3150 గవర్నర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రోటరీ అనేక శాశ్వత కార్యక్రమాలు జిల్లా తరుపున చేస్తోందని దానిలో భాగంగా భద్రాచలం క్లబ్ కూడా శాశ్వతంగా వుండే కార్యక్రమాలు చేయాలి అని తెలుపుట జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రోటరీ పూర్వ గవర్నర్లు మల్లాది వాసుదేవరావు, జె.అబ్రహాం, రమేష్ వంగల, పాకాల దుర్గాప్రసాద్ పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమానికి రోటరీ పాస్ట్ ప్రెసిడెంట్ మునికేశవ్, యశోద రాంబాబు, వీసం వసంతరావు, నాగేశ్వరరావు,




జకరయ్య, రఫీ, సోమయ్య, ప్రభాకరుప్తా, పలివెల రవికుమార్, ఎస్.కె. అజీమ్, దారా బాలాజీ, బెల్లకొండ రమేష్, బంధు నరసింహరావు, చలపతి, వందవాసు శ్రీనివాసు, వరలక్ష్మి, విక్టోరియా,కొత్త రామకృష్ణ, కుంచాల శేఖర్, సానికొమ్ము శంకర్రెడ్డి, డా:రామకృష్ణ, డా:అజిత్రెడ్డి, డా:శివరామకృష్ణ, డా: ఉదయ్, డా: శ్రీకాంత్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) ఓసిపి వై గోపాల కృష్ణమూర్తికి సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 15 (మనంప్రతినిధి):** కొత్తగూడెం జిఎం ఆఫీస్ కార్యాలయంలో గత నెల అనగా జూన్ 30న పదవి విరమణ పొందిన జిఎం (ఈ అండ్ ఎం)ఓసిపి వై గోపాల కృష్ణమూర్తికి పదవి విరమణ పొందిన సందర్భంగా, శనివారం



పుష్పగుచ్చాలు, శాలువాలతో కొత్తగూడెం జిఎం కార్యాలయంలోనిఅధికారులందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిఎం షాలెంరాజు మాట్లాడుతూ, గోపాల కృష్ణమూర్తి కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడారు.ఈ కార్యక్రమములో ఎస్.ఓ.టు జిఎం జీ.వి.కోటిరెడ్డి, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏరియా సర్వే ఆఫీసర్, ఎస్.సదానందం పి.ఓ జి.కే.ఓ.సి శ్రీ రమేష్, ఏజెంట్ పివికె.5ఇంక్లైన్ బి.రవీందర్, డీజీఎం (ఐ ఈ డి) ఎన్. యోహాను, ఇంచార్జ్ ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి.రమణారెడ్డి, ఐటీ మేనేజర్ శేషశ్రీ, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌర్య నాయక్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి.సుధాకర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# – అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

## – నాణ్యత విషయంలో రాజీ పడొద్దు – అధికారులతో ఎంఎల్ఏ వనమా సమీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 15 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి , మిషన్ భగీరథ శాఖ అధికారులతో ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెంకి 115 కోట్లు, పాల్వంచకు 100 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైన్లు ఇతరత్రా అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికను పనులు పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని ఎమ్మెల్యే వనమా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. పాల్వంచ, కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్ పనులను ఏర్పాట్లను యుద్ధ ప్రతిపాదికగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ యొక్క సమీక్ష సమావేశంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా



లక్ష్మి, చుంచుపల్లి ఎంపీపీ బాధావత్ శాంతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య శ్రీను, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఆర్ అండ్ బి డిఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డిఇ, మిషన్ భగీరథ డిఇ, ఎఇ, మున్సిపల్ డిఇ లు, ఎఇ లు, మున్సిపల్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బుసరాయి గ్రామస్తులకు అవగాహన సదస్సు

**ఆళ్లపల్లి జూలై 15 (మనం న్యూస్):** బుసరాయి గ్రామస్తులకు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రతీష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా అపరిచితులు సంచరించినట్లు తరసపడితే స్థానిక పోలీస్ శాఖ వారికి సమాచారం



అందించాలని వారి వివరాలు వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలం అయినందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని వర్షాలకు వాగులు పొంగుతున్న సమయంలో వాగులు దాటే ప్రయత్నాలు చేయరాదని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి : కొరిపల్లి

**ఖమ్మం, జూలై 15(మనం న్యూస్) :** పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ మాదిగ హక్కుల దండోరా(ఎంహెచ్డి) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు దుపెల్లి శీను మాదిగ శ్రీను మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ధర్నాలో మాదిగ హక్కుల దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు యాతాకుల భాస్కర్ మాదిగ, జాతీయ అధ్యక్షులు సురేందర్ మాదిగా, రాష్ట్ర అధ్యక్షులు కొంగర శంకర్ మాదిగ ఆదేశాల మేరకు శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముందు ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ఎబిసిడి వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తోందన్నారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ, మహిళా అధ్యక్షురాలు నారపోగు నాగమణి, ఖమ్మం నియోజకవర్గం ఇన్చార్జి బంక వెంకన్న మాదిగ, ఖమ్మం



నగర అధ్యక్షులు కలకోటి నాగేశ్వరరావు మాదిగ, వైరా నియోజకవర్గ ఇన్చార్జి తడికమల్ల కాటయ్య మాదిగ, ఉమ్మడి జిల్లా యువసేన జిల్లా అధ్యక్షులు జెర్రీ పోతులనరేష్ మాదిగ, ఎంఎస్ యు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి మధు మాదిగ, రూరల్ మండల అధ్యక్షులు జంగం వెంకయ్య మాదిగ, కామేపల్లి మండల అధ్యక్షులు దొంగల సతీష్ మాదిగ, ఈశ్వరి పార్వతి, అప్పారావు మాదిగ, అప్పారావు, బుడగ జంగాల నాయకులు గంగస్వామి తిరుపతయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో హెల్త్ కార్డ్స్ పంపిణీ

**ఖమ్మం, జూలై 15(మనం న్యూస్):** ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల చర్చ్ పాస్టర్స్ కు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇచ్చిన హామీ మేరకు మమత ఆసుపత్రిలో ఉచిత వైద్యం నిమిత్తం 85 మంది చర్చ్ పాస్టర్ కు హెల్త్ కార్డులను శనివారం వీడియోస్ కాలనీ క్యాంపు



కార్యాలయంలో పంపిణి చేశారు. ఆయా హెల్త్ కార్డులను సుడా చైర్మన్ విజయ్ కుమార్, మంత్రి పిఏ రవి కిరణ్, మండల నాయకులు మందడపు నర్సింహరావు, రఘునాథపాలెం మండల పాస్టర్ కమిటీ చైర్మన్ మంద సంజీవరావు తదితరులు పంపిణి చేశారు. మమత ఆసుపత్రిలో పాస్టర్స్ కు ఉచిత వైద్య సేవలు అందించాలని ఇటీవలే పాస్టర్స్ కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన మంత్రి పువ్వాడ అందుకు అంగీకరించారు. మమత ఆసుపత్రిలో ఉచిత వైద్యం కోసం హెల్త్ కార్డులను మంజూరు చేశారని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం వైద్యం అత్యంత ఖరీదు అయిందని, సామాన్యులు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేసుకునే పరిస్థితి లేదని పాస్టర్స్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా స్పందించి మమత ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేందుకు ముందుకు వచ్చిన పువ్వాడ ఫౌండేషన్, ఆసుపత్రి చైర్మన్, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి పాస్టర్స్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్స్ జాన్ కాంతారావు, రత్నం, తిమోతి , ఇమ్మనియల్, లాజర్, సామియేలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ లో పొంగులేటి పదవిపై హర్షాతిరేకం

## – ఊకంటి గోపాలరావు నాగా సీతారాముల ఆధ్వర్యంలో ర్యాలీ

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 15 (మనం ప్రతినిధి):** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ గా ఎన్నికపట్ల హర్షం వ్యక్తం చేసిన టిపిసిసి సభ్యులు నాగ



సీతారాములు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఊకంటి గోపాలరావులు హర్షం వ్యక్తంచేశారు . ఈ సందర్భంగా శనివారం విద్యానగర్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు మోటర్ సైకిల్ ర్యాలీ మరియు కార్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఊకంటి గోపాలరావు మాట్లాడుతూ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రం మొత్తం పర్యటించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, ఎర్రం శెట్టి ముత్తయ్య, ఆకునూరి కనకరాజు, చింతలపూడి శేఖర్, గుడివాడ రామ లక్ష్మణ్, తాండ్ర నాగబాబు, దేవరగట్ల ప్రసాద్, పూనెం శీను, సత్యనారాయణ రెడ్డి, గౌస్, గోరె, బాబు, దుర్గారావు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుత్తా సీతయ్య

**ఖమ్మం, జూలై 15(మనం బ్యూరో) :** తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కమిటీలో రెండవసారి ప్రధాన కార్యదర్శిగా గుత్తా సీతయ్య చోటు దక్కించుకున్నారు. గత 36 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. కామేపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా 9 సంవత్సరాలు, స్వర్గీయ నందమూరి తారక రామారావుకి రామ దండు సేవకుడిగా ఏడు సంవత్సరాలు పని చేశారు. గత మూడున్నర సంవత్సరాల నుండి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా. ఆఫీస్



ఇన్చార్జిగా పని చేశారు. తిరిగి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తనకు పదవి రావడం కోసం కృషి చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథంకి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్కి, జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తానని తెలిపారు.

# బోనమెత్తిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు

**– బోనాలతో కనువిందు చేసిన చిన్నారులు, మహిళా టీచర్లు**

**.– పోతురాజు విన్యాసాలతో నేత్రపర్వంగా బోనాల ఊరేగింపు**

**ఖమ్మం, జూలై 15(మనం న్యూస్) :** బోనాలతో, పోతురాజుల విన్యాసాలతో స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు శనివారం కనువిందు చేశారు. తెలంగాణ సంస్కృతిలో ప్రధాన ఘట్టమైన బోనాల వేడుకను స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో నేత్రపర్వంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు తమ తమ గృహాలనుంచి సాంప్రదాయబద్ధంగా అలంకరించిన బోనాలను స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు తీసుకొని వచ్చారు. పాఠశాలలో బోనాలకు సాంప్రదాయకరంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బోనాలను నెత్తిన పెట్టుకున్న చిన్నారులు, మహిళా టీచర్లు నగరపురవీధుల్లో బోనాల ఊరేగింపు నిర్వహించారు. పోతురాజు విన్యాసాలు , డప్పు దరువులతో ఈ ఊరేగింపు నేత్ర పర్వంగా జరిగింది. చిన్నారులతోపాటు పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్ రాణి, మహిళా టీచర్లు బోనాలతో ఈ ఊరేగింపులో భాగస్వాములయ్యారు. సమీపంలోని దేవాలయంలో బోనాలతో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. తరతరాలుగా మన తెలంగాణలో బోనాల వేడుకలు



ప్రాచీన కాలం నుంచి ఇంటింటా నిర్వహించటం జరుగుతుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల సంబరాలు ప్రతికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. బోనాల సంబరాల ప్రాధాన్యతను తెలియజేయడానికి తమ పాఠశాలలో బోనాల ఉత్సవాన్ని నిర్వహించామన్నారు. అన్ని మతాల, సాంప్రదాయాల విశిష్టతను తమ పాఠశాలలో విద్యార్థులకు తెలియజేసేలా ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నామని కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ రాణి, మహిళా టీచర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# తాజ్ మహల్ సందర్శన

**విజయవంతంగా కొనసాగుతున్న ప్రజా ప్రతినిధుల విజ్ఞాన స్టడీ టూర్**

**ఖమ్మం , జూలై 15(ఖమ్మం బ్యూరో) :** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వం...నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా ప్రతినిధుల విజ్ఞాన యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం ఢిల్లీలోని వివిధ చారిత్రక ప్రదేశాలను తిలకించారు. తాజ్ మహల్, రెడ్ పోర్ట్ తదితర చారిత్రక కట్టడాలను సందర్శించి, విజ్ఞాన విషయాలను తెలుసుకున్నారు. ఆదివారం మరికొన్ని చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది. ఈ విజ్ఞాన యాత్రలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు (పాల్వంచ), సొసైటీ అధ్యక్షులు మండే వీర హన్మంతరావు, అన్నపురెడ్డిపల్లి అశ్వారావుపేట, దమ్మపేట, పాల్వంచ , చంద్రుగొండ, , లక్ష్మీదేవిపల్లి, ములకలపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, బండి పుల్లారావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, పూసల విశ్వనాథం,మల్లెల శ్రీరామ్మూర్తి, మంతపురి రాజుగౌడ్, దారా వెంకటేశ్వరరావు, కొట్టి వెంకటేశ్వరరావు, మోరంపూడి అప్పారావు, జెట్పీటీసీలు పైడి వెంకటేశ్వరరావు(



దమ్మపేట ) , బరపాటి వాసుదేవరావు ( పాల్వంచ ) , భరత లాలమ్మ, భరత రాంబాబు , భరత లాస్యశ్రీ ( అన్నపురెడ్డిపల్లి ) , జెట్పీ కో ఆప్షన్ సయ్యద్ రసూల్, ఎంపీపీ లు జల్లేపల్లి శ్రీరామ్మూర్తి( అశ్వారావుపేట ) , మేడి సరస్వతి ( పాల్వంచ), మట్ల నాగమణి( ములకలపల్లి, భూక్యా సోన ( లక్ష్మీదేవిపల్లి ) , భూక్యా బాలాజీ , పాయం లలిత , సున్నం ప్రసాద్ ( అన్నపురెడ్డిపల్లి) , సోయం ప్రసాద్ ( దమ్మపేట) , కొత్తగూడెం కు చెందిన పాటిబండ్ల వీరవర ప్రసాద్ విజ్ఞాన యాత్రలో ఉన్నారు.

# నులిపురుగుల నిర్మూలన పై నిర్లక్ష్యం తగదు... : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్ జూలై 15 (మనం ప్రతినిధి):** నులిపురుగుల నిర్మూలనపై నిర్లక్ష్యం తగదని 19 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా మాత్రలు వేయాల్సిందేనని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 15వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం లో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 22వ తేదీ వరకు చేపడుతున్న కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చిన్న వయసులో పిల్లల ఆరోగ్యం పై సరైన దృష్టి పెట్టకపోతే చిన్న జబ్బులే చివరికి ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఏర్పడుతుందని అందుకే వారి ఆరోగ్యం కొరకు 19 ఏళ్ల లోపు వారందరికీ జాతీయ నులిపురుగుల నిర్మూలన ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు.జిల్లాలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఒక సంవత్సరం నుండి ఐదు సంవత్సరముల లోపు చిన్నారులు 36వేల 68 మంది ఉన్నారని ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరముల చిన్నారులకు మాత్రం మాత్రలను పొడిచేసి నీటితో తాగించాలన్నారు. ఆరు సంవత్సరంల నుండి 10 సంవత్సరంలలోపు వారు 51998 మంది 11 సంవత్సరముల నుండి 19 సంవత్సరంల లోపు వారు 88 వేల 40 మంది మొత్తంగా ఒక లక్ష 76 వేల 106 మందికి అందజేయాలన్నారు.వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మెప్మా మున్సిపాలిటీ విద్యాశాఖలు సంయుక్తంగా



సమన్వయంతో విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు.స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘాలు మహిళ స్వయం సహాయక సంఘాలు సహకారం అందించాలని అంగన్వాడి కేంద్రాల లో చిన్నారులకు పాఠశాలలు కళాశాలల విద్యార్థులకు అల్బెన్డజోల్ మాత్రలు తప్పక అందించాలన్నారు. అల్బెండజోల్ మాత్రలు వేసుకోకపోతే పొట్టలో నులిపురుగులు ఏర్పడి రక్తహీనతకు దారి తీస్తాయన్నారు. రెల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ప్రధాన కూడళ్ళు , మార్కెట్లు సందర్శిస్తూ ప్రతి ఒక్కరికి నులిపురుగు నిర్మూలన మాత్రలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆర్ సి ఓ రాజ్యలక్ష్మి మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ ఉప వైద్య శాఖ అధికారులు డాక్టర్ అంబరీష, మురళీధర్ మలేరియా అధికారి సుధీర్ రెడ్డి డాక్టర్ రాజకుమార్ మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి హైమావతి సిడిపివోలు డేబోరా, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటికి పదవి రావడం పట్ల సర్వత్రా హర్షం

**– క్యాంపు కార్యాలయంలో బాణసంచా పేల్చి సంబురాలు**

**ఖమ్మం, జూలై 15(మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి ఆ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ టీపీసీసీ కో ఛైర్మన్ గా పదవి



బాధ్యతలు కట్టబెట్టడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జై కాంగ్రెస్ జై పొంగులేటి నినాదాలు చేస్తూ బాణసంచాలను పేల్చారు. ఈ సందర్భంగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి కేక్ కట్ చేసి సంబురాలను ప్రారంభించారు.

## భూదాన్ భూముల ఆక్రమణలపై కఠిన చర్యలు : కలెక్టర్

**ఖమ్మం, జూలై 15(మనం న్యూస్)** ఖమ్మం అర్బన్ మండలంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల ఆక్రమణలు సహించేది లేదని, కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగుమట్ల లో సర్వే నెంబర్ 147, 148, 149



లలో భూదాన్ భూములు ఉన్నట్లు ఆయన అన్నారు. ఒకరిద్దరు దళారులు అమాయక పేద ప్రజల నుండి డబ్బులు వసూలు చేసి, వారిని భూదాన్, పరిసర పట్టా భూముల ఆక్రమణకు ఉసిగొల్పుతున్నట్లు, వారిని మోసం చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. దళారులు ఒక్కొక్కరి నుండి రూ. 40 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. ఖమ్మం నుండే కాక సూర్యాపేట, తల్లాడ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలచే భూ ఆక్రమణలు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం భూ ఆక్రమణ చేసి, 300 షెడ్లు వేయగా, అన్నింటిని కూల్చివేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలెవ్వరు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, భూ ఆక్రమణలపై కఠిన చర్యలు వుంటాయని, భూ ఆక్రమణదారులు, ప్రోత్సహించిన వారిపై భూ ఆక్రమణ, క్రిమినల్ కేసులతో పాటు పిడి యాక్ట్ నమోదు చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## రూ.వెయ్యి కోట్లన్నారు....

(మొదటి పేజీ తరువాయి)

వరదలను ఎదుర్కొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ముఖ్యమంత్రి దృష్టికి స్థానిక వరద బాధితులు తెలిపారు. వారిని పరామర్శించిన అనంతరం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆ సందర్భంగా కేసీఆర్ మాట్లడుతూ భద్రాచలంలో వరదలు వచ్చినపుడల్లా ప్రతిసారి ఇక్కడి ప్రజలు ముంపునకు గురికావడం బాధాకరమని, బాధితులకు వరద సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామని అన్నారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలకు ఎత్తైన ప్రదేశంలో రూ.1000 కోట్లతో కొత్త కాలనీ నిర్మిస్తామని సీఎం స్పష్టం చేశారు. అనుహ్యంగా చాల ఏండ్ల తర్వాత వరదలు వచ్చాయి.. భద్రాచలం, పినపాక నియోజకవర్గాలు చాలా దెబ్బతిన్నాయని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణ నష్టం జరగకుండా కాపాడాలని చెప్పాడం జరిగిందన్నారు. భద్రాచలం పట్టణంలో గోదావరి ముంపు వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్న అశోక్ నగర్ కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ, శిల్పి నగర్, రామాలయం ప్రాంతం, ముదిరాజ్ బజార్, సుభాష్ నగర్ కాలనీ ప్రజలకు పట్టణంలో 1000 కోట్లతో డబల్ బెడ్ రూమ్ నిర్మించి అందరిని అక్కడికి తరలిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీకి నేటికీ ఏడాది పూర్తయింది. డబల్ బెడ్ రూమ్ కాలనీల కోసం ఇప్పటివరకు పునాది కూడా తీయలేదు. వరదల వలన సర్వం కోల్పోయిన వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన, పది వేల రూపాయల ఆర్థిక సాయం ఇప్పటికీ చాలామందికి అందని పరిస్థితి నె లకొంది. రూ. 1000 కోట్లతో కొత్త కాలనీ నిర్మాణం ద్వారా శాశ్వతంగా ఈ సమస్య మనకు పోవాలని, భద్రాచలం పట్టణం వరద ముంపునకు గురికాకుండా చర్యలు తీసుకుంటామని కేసీఆర్ స్పష్టం చేశారు. ముంపు ప్రాంతాల ప్రజలను మరో ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని, సింగరేణి, ప్రభుత్వం కలిసి రూ. 1000కోట్లతో రెండు, మూడు వేల ఇండ్లతో కాలనీ నిర్మించబోతున్నామని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి అధికారులు చర్యలు తీసుకుంటారని, భద్రాచలం, పినపాకలో వరద బాధలు లేకుండా చర్యలు చేపడుతామన్నారు. గోదావరికి 90 అడుగుల మేర వరద వచ్చినా ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతామన్నారు. ఎత్తైన ప్రాంతంలో కాలనీ నిర్మాణానికి సీఎస్ చర్యలు తీసుకుంటారని కేసీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ నేటికీ ఏడాదైనా ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు భద్రాచలం నియోజకవర్గం అంటే చిన్న చూపని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

# ఇల్లందు ఏజెన్సీ గిరిజనేతర హక్కుల పోరాట ఐక్యవేదిక

## వివిధ కుల సంఘాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు







**ఇల్లందు జూన్ 15 (మనం న్యూస్) :** ఇల్లందు హరిహర క్షేత్రంలో శనివారం గిరిజనేతర హక్కుల పోరాట ఐక్యవేదిక కన్వీనర్ జనగాం కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పులి గండ్ల మాధవరావు, శ్రీరామ్ కోటయ్య, బండారు సత్యం లు మాట్లాడుతూ గిరిజనేతరులు ఏజెన్సీలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించి ఈనెల 20 తారీకున జరిగే ప్రదర్శనను జయప్రదం చేయుటకు కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లెందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ ని కొత్తగూడెంజిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ని కలిసి ఏజెన్సీలో గిరిజనులకు జీవనోపాధి లేదని పోడు భూములకు ఏజెన్సీ చట్టమైన వన్ ఆఫ్ సెవెంటీ చట్ట పరిధిలో పోడు భూములకు హక్కు కల్పించాలని మాన్యువల్ పహానిలు ఇవ్వకపోవడం వలన సంక్షేమ పథకాలకు రైతు రుణాలకు దూరమవుతున్నారు వీటిని కల్పించాలని నివసించే ఇండ్ల నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కరెంట్ కనెక్షన్ ఇవ్వాలని కోరినాము అలాగే ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ నిండు అసెంబ్లీ సాక్షిగా వన్ ఆఫ్ సెవెంటీ చట్టంలో గిరిజనేతరకు ఒక క్లాస్ ఉన్నదని దాన్ని ఇంప్లిమెంటేషన్ చేస్తే వారికి కూడా ఉపయోగం జరుగుతుందని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే నాయకత్వంలో ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలందరూ సమీక్షించుకొని విధంగా ప్రయత్నం చేసి మాకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే ని కోరినాము అలాగే గిరిజనుల హక్కులు రక్షణ కొరకు వచ్చిన చట్టాలకు మేము వ్యతిరేకం కాదని మేము జీవనోపాధి కొరకు మాత్రమే హక్కులు సాధించుకోవడం కొరకు ఉద్యమిస్తున్నామని వివరించాము. ఈ విషయాల పైన ఎమ్మెల్యే బానోత్ హారిప్రియ నాయక్, జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, స్పందిస్తూ మీరు చేసేటటువంటి న్యాయమైన కోరికలను మేము ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు . చట్టాలు కేంద్ర పరిధిలోనివని వాటిని ముట్టుకునే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదని కేంద్ర ప్రభుత్వ పరిధిలోని తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే గిరిజన శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, తో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పినారు. ఇరువురు పాజిటివ్గా గిరిజనేతర సమస్యలపై స్పందించి పరిష్కార మార్గాన్ని చూపడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినందుకు గిరిజనేతర హక్కుల పోరాటఐక్యవేదిక వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తుంది. ఈనెల 29వ తారీఖున ఖమ్మం వస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వ హెూం శాఖ మాత్యులు అమిత్ షా ని కలిసి రిప్రజెంట్ చేయడానికి బిజెపి జిల్లా నాయకులు నాళ్ల సోమసుందర్ ని కలిసి అపాయింట్మెంట్ ఇప్పించాల్సిందిగా కోరినాము వారు కూడా తప్పకుండా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చి ఉన్నారు వారికి కృతజ్ఞతలు. గిరిజనేతర హక్కుల పోరాట ఐక్యవేదిక తరపున కన్వీనర్ జనగం కోటేశ్వరరావు, పులి గళ్ళ మాధవరావు, శ్రీరామ్ కోటయ్య, బండారు సత్యం ,విషయాలను పెద్దలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంచ రమేష్, హరి ప్రసాద్ యాదవ్, బండారు నాగేశ్వరరావు, తుడుం బాబు, కోడి మల్లయ్య, వర్రె లింగన్న, నెల్లూరు వెంకటేశ్వర్లు, వర్రే వినయ్, శివ,దాసరి కోటయ్య,వల్లోజు కాళిదాసు. గాంది, రాజాలు, ముల్లా శ్రీను.మోడెమ్ సంపత్ కోడి కృష్ణ చంద శ్రీనివాస్ కొండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకులు దాడులను భట్టి విక్రమార్క వివరించిన రాయల

**తిరుమలాయపాలెం, జూలై 15 (మనం న్యూస్):**పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగించుకుని మొదటి సారిగా గాంధీభవన్ కు వచ్చిన లిసిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా లిటీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు కలిసి, పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడులను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు, అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని త్వరలో డీజీపీని కలిసి,వివరిస్తానని, దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే వరకు పోరాడుతానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్,పోట్ల కిరణ్, గుగులోతు మోహన్, పాల్గొన్నారు..



# జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కొంటె ముక్కల నాగేశ్వర్ రావు

**ఖమ్మం, జూలై 15(మనం బ్యూరో) :** జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కొంటె ముక్కల నాగేశ్వరరావు నియామకం అయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్ట పడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ దృష్టిలో పెట్టుకుంటుంది అన్నారు. కిసాన్ సెల్ ఉపాధ్యక్షులుగా పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు , రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ బిహెచ్ రబ్బానీ, రఘునాథ పాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రెంటాల ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహమూద్, వసీం, గాదరి బాబు, తది తరులు పాల్గొన్నారు

# హద్దులు దాటిన ర్యాగింగ్ చేస్తే జైలు శిక్ష

## న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు జులై 15 (మనం న్యూస్):** ఇల్లందు సుదిమల్ల గిరిజన బాలికల వసతి గృహంలో శనివారం ఇల్లందు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అధ్యక్షతన ర్యాగింగ్ హద్దులు దాటితే అనే అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిందితుడు విద్యార్థి విద్యార్థిని పై దాడి చేయడం జరిగితే ఏడాది వరకు శిక్ష 2000 రూపాయల వరకు జరిమానా విధించవచ్చు. అదేవిధంగా ర్యాగింగ్ నేరంలో బాధిత విద్యార్థి అక్రమ నిర్బంధానికి గురిచేసి అతని గాయపరిచినట్లయితే నేరస్తునికి రెండేళ్ల వరకు జైలు శిక్ష 5000 రూపాయల వరకు జరినామా విధించబడతాయి ఇదే నేరంలో భాగంగా విద్యార్థిని బలవంతంగా లాక్కెళ్ళడము అతనికి లేదా ఆమెకి తీవ్రంగా గాయం కలుగజేయడం లేదా మానభంగం జరపడం లేదా ప్రకృతి విరుద్ధమైన లైంగిక చర్యలు జరపడం జరిగితే నేరస్తునికి ఏదేళ్ల వరకు జైలు శిక్ష పదివేల రూపాయల వరకు జరిమానా విధించడానికి సెక్షన్ అవకాశముంది. అదేవిధంగా ర్యాగింగ్ సందర్భంలో మరణించడం జరిగిన లేదా విద్యార్థి ఆత్మహత్యలోనైనా నేరస్తునికి జీవిత ఖైదు లేదా పది సంవత్సరాల వరకు జైలు శిక్ష తో పాటు 50 వేల రూపాయల జరిగానా విధించబడతాయని వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి ఇల్లందు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి రవికుమార్ నాయక్, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్, ట్రెజరర్ కే ఉమామహేశ్వరరావు, న్యాయవాది ఎం. వీరేందర్, వసతి గృహ వార్డెన్ బి .సునీత, సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అరుణాచలం కు ప్రత్యేక బస్సు

**భద్రాచలం, జూలై 15 (మనం న్యూస్ )**ఆగష్టు 1 న బహుళ శుద్ధ శ్రావణ మాస పౌర్ణమి సందర్భంగా టీఎస్ ఆర్టీసీ భద్రాచలం డిపో నుండి అరుణాచలం గిరిప్రదక్షిణకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశారు. బస్సు జులై 30న రాత్రి 8.00 గంటలకు బయలుదేరి కాణిపాకం చూపించుకొని 31 రాత్రి అరుణాచలం చేరుకొంటుంది.1 వ తారీఖున గిరిప్రదక్షిణ అనంతరం సాయంత్రం బయలుదేరి గోల్డెన్ టెంపుల్ (శ్రీపురం ) చూపించి 2 రాత్రి కి భద్రాచలం చేరును. బస్సు కు రానుపోను టికెట్ వెల 3400/- మాత్రమే. వివరాలకు 9553993099,7382856625 వాట్సాప్ ద్వారా సంప్రదించగలరు.

# మత్తు వైద్యులదే కీలక పాత్ర

**ఖమ్మం, జూలై 15(మనం బ్యూరో) :** వైద్య రంగంలో మత్తు వైద్యులదే కీలక పాత్ర అని మమత ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి పువ్వాడ జయశ్రీ తెలిపారు. శనివారం మమత ఆసుపత్రిలోని డెంటల్ కళాశాలలోని పువ్వాడ ఆడిటోరియంలో అనస్తీషియాలజిస్టు ఎనిమిదవ రాష్ట్ర స్థాయి సదస్సును పువ్వాడ జయశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వైద్య రంగంలో అనస్తీషియాలజిస్టు (మత్తు వైద్యులు) లదే కీలక పాత్ర అని తెలిపారు. రోగి పరిస్థితిని బట్టి వారికి ఏవిధమైన మందును అందించాలో వారికి తెలుసు అన్నారు. జనరల్ ఫిజిషియన్ వలే వారు కూడా వైద్య సేవలను అందిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రస్తుతం వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వైద్య సేవలను అందించాలని ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి సదస్సును మమత వైద్య కళాశాలలో నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. 25 ఏళ్ల క్రితం మమత ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించామని నాటి నుంచి నేటి వరకు అనేక మంది వైద్య విద్యను అభ్యసించి స్థిరపడ్డారని తెలుపుతూ వారంతా ప్రస్తుతం తమ కళాశాలలో ఫ్యాకల్టీగా పని చేయడం ఎంతో అభినందనీయమన్నారు.

మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా వైద్య విద్య మాత్రమే కాకుండా ఫ్యాకల్టీ రంగంలో కూడా రాజీ లేకుండా వైద్య విద్యతో పాటు రోగులకు వైద్యం అందించడంలో ముందుంటున్నామని తెలిపారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్తీషియాలజిస్టు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎంవి భీమేశ్వర్ మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అనస్తీషియాలజిస్టులు కూడా వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్ కేర్, ఎమర్జెన్సీ మెడిసిన్, ఐసియు, శస్త్ర చికిత్సల్లో మత్తు వైద్యులే కీలకమన్నారు. రోగి పరిస్థితిని బట్టి మందును ఏవిధంగా ఇవ్వాలో మత్తు వైద్యులకు తెలుస్తుందన్నారు. మానవ శరీరంపై పూర్తి అవగాహన కలిగి ఉండి వారికి ఎటువంటి వైద్యం అందించాలో మత్తు వైద్యులకు తెలుసని ఆయన తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మత్తు వైద్యులు అందించిన సేవలు ఎనలేనివన్నారు. ప్రస్తుతం సాధారణ వైద్యుల వలే మత్తు వైద్యులు కూడా రోగులకు వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో రోగిని కాపాడేది మత్తు వైద్యులేనని కానీ ఆ విషయం ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు. దేశంలో మత్తు వైద్యులు వైద్య సేవలను అందించడంలో తెలంగాణ రాష్ట్రంలో ముందంజలో ఉంటారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

ఈ సదస్సులో 50 మంది జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ వైద్యులు తమ అనుభవాలను అనస్తీషియా విభాగంలో వస్తున్న ఆధునీక పద్ధతులు, సాంకేతికత తదితర అంశాలపై వివరించారు. పిజి విద్యార్థులు రూపొందించిన నూతన పద్ధతులను ఈ సదస్సులో ప్రవేశపెట్టారు. సుమారు 800 మంది వైద్యులు ఈ సదస్సులో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఏ జాతీయ కార్యదర్శి డాక్టర్ సుక్మింధర్ జిత్సింగ్, ఐఎసి రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్, సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ ఛైర్మన్ 173బాగం కిషన్రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. సురేష్, ట్రెజరర్, కో ఛైర్మన్ రవి, ఎం. కోటేశ్వరరావు, మమత ఆసుపత్రి ప్రిన్సిపాల్ టి. అనిల్కుమార్, ఐఎసి నేషనల్ జిసి మెంబరు చింతల కిషన్, పంకజ్ గుప్తా, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.